డిపిఒగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బి.శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో తాను విశాఖపట్నం సమగ్ర శిక్ష, ఎడిషనల్ కో-ఆర్డినేటర్‌గా పని చేశానని తెలిపారు. బదిలీపై తూర్పు గోదావరి జిల్లాకు వచ్చానన్నారు. 1999లో ముమ్మిడివరంలో ఎంపిడిఒగా తొలుత ప్రభుత్వ సర్వీస్‌లో చేరానని తెలిపారు. పెద్దాపురం ఎంపిడిఒగా, విశాఖపట్నంలో జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్‌గా, డిప్యూటీ సిఇఒగా, విశాఖలో డ్వామా పీడీగా విధులు నిర్వహించానని తెలిపారు. అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తానని తెలిపారు.

పసిడి పరుగు

- ఐదేళ్లలో బంగారం ధర రెట్టింపు
- 2019లో గ్రాము రూ.3,200, నేడు రూ.7450
- పెరిగిన ధరతో సామాన్యులు వెనకడుగు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

బంగారం ధరలు రోజు రోజుకీ ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన పదేళ్లలో గ్రాముకు రూ.3,280 పెరిగింది. వెండి ధరలు సైతం పరుగులు పెడుతున్నాయి. బంగారం ధర నాలుగేళ్లలో ధర రెట్టింపు అయింది. గడిచిన 50 ఏళ్లలో పెరిగిన ధర ఒక ఎత్తయితే నాలుగేళ్లలో పెరిగిన ధర అధికం అనడంలో ఏ మాత్రమూ సందేహం లేదు. కోవిడ్ కారణంగా అన్ని రంగాలు సంక్షోభంలో కూరుకుపోయిన విషయం విధితమే. బ్యాంకు వడ్డీలు తగ్గాయి. రియల్ ఎస్టేట్ పూర్తిగా కుదేలైంది. కాని బంగారం మాత్రం దూసుకుపోయింది. తాజాగా పది గ్రాముల బిస్కెట్ బంగారం రూ.74,500 వేలకు చేరింది. ధర ఇదే విధంగా పెరిగితే త్వరలో రూ.80 వేలకు చేరే అవకాశం ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి. ధరల పెరుగుదల, మరో వైపు కార్పొరేట్ సంస్థల రాకతో స్థానిక వ్యాపారాలు పూర్తిగా వెల వెల బోతున్నాయి. ఆభరణాల తయారీ కార్మికులు ప్రత్యామ్నాయ ఉపాధి వెతుక్కుంటూ వలసలు వెళ్లిపోతున్నారు.

రాజమహేంద్రవరంలో 200లకు పైగా షాపులు

బంగారం ధర రోజూ రోజులకు పెరుగుతుండటంతో మార్కెట్ వెలవెలబోతోంది. గడిచిన వారంలో పసిడి ధర గ్రాముకు రూ. 200పైనే పెరిగింది. గత కొంతకాలం వరకూ గ్రాము బంగారం రూ.5400 నుంచి రూ.5900 మధ్యనే ఉంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల ప్రభావం బులియన్ మార్కెట్‌పై చూపింది. దీంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరగడంతో ధర ఆకాశాన్ని అందింది. జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం పట్టణాల్లో అత్యధికంగా బంగారం దుకాణాలు ఉన్నాయి. అత్యధిక వ్యాపారం రాజమండ్రిలో జరుగుతోంది. మెయిన్ రోడ్డు, గోకవరం బస్టాండ్, ఎవి అప్పారావు రోడ్డు తదితర ప్రాంతాల్లో కార్పొరేట్ సంస్థలు, ఇతర చిన్న షాపులు కలిపి 200పైగా ఉన్నాయి. ప్రస్తుత ధర పెరగటంతో వినియోగ దారులు కొనుగోలు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రానున్న రోజుల్లో ధర మరింత తగ్గ తుందన్న ఆశతో అవసరం ఉన్నా ఆ స్థాయిలో కొనుగోలు చేయడం లేదు. దీంతో జ్యూయలరీ షాపుల్లో సందడి కనిపించడం లేదు. దీనికి తగ్గట్టు వెండి కూడా దూసుకుపోతోంది. గత నెలలో కేజీ రూ.68 వేల మధ్య చాలాకాలం నిలకడగా ఉన్న ధర పసిడితో పోటీ పడుతోంది. అయితే కేజీ వెండి రూ.73 వేలకు చేరింది.

సీజన్ అయినా కొరవడిన సందడి

ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో కళ కళలాడాల్సిన బంగారం షాపులు వెలవెల బోతున్నాయి. ఓ వైపు ధరలు పెరగటం మరో వైపు, కార్పొరేట్ సంస్థల రాక ప్రధాన కారణమని జ్యూయలరీ షాపుల యజమానులు చెబుతున్నారు. 2013లో గ్రాము రూ.2,920 ధర ఉండేది. 2018లో రూ.3వేలు, 2019లో రూ.3,200చేరింది. 2020లో రూ.3,500 నుంచి రూ.4200, 2021లో రూ.4,800, 2022 రూ.5,300, 2023లో రూ.6,200 చేరింది. తాజాగా రూ.7,450కి చేరింది. ఉమ్మడి జిల్లా వ్యాపారంగా గతంలో సుమారు 10 వేలకు పైగా కార్మికులు ఆభరణాల తయారీ రంగంలో ఉపాధి పొందేవారు. ఈ రంగంలో ఆధునిక సాంకేతిక పరికరాలు రావటం, ధరలు పెరుగుదల, కార్పొరేట్ సంస్థలు రెడీమేడ్ వ్యాపారం ప్రారంభించటంతో కార్మికులకు ఉపాధి కొరవడింది. దీంతో సుమారు 40 శాతం మంది ఇతర రంగాలకు తరలి వెళ్లినట్లు జ్యూయలరీ వర్గాలు చెబుతున్నారు.

ధరలు క్రమంగా పెరిగిపోతున్నాయి

బంగారం ధరలు క్రమ క్రమంగా పెరగటమే తప్ప తగ్గే పరిస్థితులు కన్పించటంలేదు. రాజమహేంద్రవరంలో కిరాణా స్టోర్స్ నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాను. ప్రతి సంవత్సరమూ అక్షయతృతీయ, సంక్రాంతి, దసరా పండుగకు బంగారం ఆభరణాలు కొనుగోలు చేస్తుంటాను. గత ఐదేళ్లలో ధరలు విపరీతంగా పెరగటంతో వెనకడుగు వేయాల్సి వస్తోంది. గతంలో తయారీ చేయించే వాళ్లము. ప్రస్తుతం మోడల్స్ అందుబాటులో ఉండటంతో రెడీమేడ్ కొంటున్నాము.

- కె. వెంకటేశ్వరరావు సీతం పేట, రాజమహేంద్రవరం

నగల వ్యాపారం ఆశాజనకంగా లేదు

బంగారు ఆభరణాలు తయారీ, విక్రయం రంగంలో గత మూడు దశాబ్దాలుగా పని చేస్తున్నాను. గతంలో పెళ్లిళ్ల సీజన్‌లో విరివిగా ఆర్డర్లు వచ్చేవి. మా కుటుంబంతో పాటు మరో ఐదుగురు మా షాపులో ఉపాధి పొందేవారు. ప్రస్తుత పరిస్థితులు పూర్తిగా తలకిందులయ్యాయి. కార్పొరేట్ సంస్థలు గడిచిన ఐదేళ్లలో 5కు పైగా భారీ షాపులు ఏర్పాటు చేశాయి. దీంతో స్థానిక వ్యాపారాలు పడిపోయాయి. పండుగలకు, పెళ్లిళ్లకు బంగారం కొనుగోలు చేయటం ఆనవాయితీగా వస్తోంది. గతంలో తయారీ చేయించే వారు సైతం ప్రస్తుతం రెడీమేడ్ కొనుగోలు చేయటంతో ఉపాధి కొరవడింది.

- కె.భాస్కరాచారి, మెయిన్ రోడ్డు

విజేతలకు బహుమతులు అందిస్తున్న డిఎస్ఇఒ

పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు అన్నారు. స్వర్ణాంధ్ర–2047 జిల్లా స్థాయి పోటీలను స్థానిక ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. 2047 విజన్ సాకారానికి విద, నైపుణ్యాభివృద్ధిలో మార్పులు అనే అంశంపై వ్యాసరచన, 2047 విజన్ సాకారానికి సాంకేతిక, గ్రీన్ ఎనర్జీ, భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించ డానికి విద్యా సంస్థల్లో రావాల్సిన మార్పులు అనే అంశంపై వక్తృత్వం, 2047 విజన్ సాకారానికి సుస్థిరత, నాలెడ్జ్ ఎకానమీ, ఆర్థికాభివద్ధి సాధించడానికి ప్రభుత్వం ఏం చేయాలి, ప్రజలు ఏం చేయాలని అనే అంశంపై డిబెట్ నిర్వహించారు. మొత్తం 19 మండలాల నుండి 169 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. పోటీల అనంతరం డిఎస్ఇఒ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాజమండ్రి డివిజన్ ఉపవిద్య శాఖదికారి ఇవిబిఎన్.నారాయణ, సమగ్ర శిక్షా ఎఎంఒ గౌరీశంకర్‌రావు, సిఎంఒ కె.శ్రీనివాస్, డైట్ లెక్చరర్ ఆర్‌జెడి రాజు, అర్బన్ రేంజ్ డిఐ దిలీప్‌కుమార్, గైడ్ టీచర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు..వ్యాస రచనలో గోపాలపురం ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని కె.గీతాశ్రీ, పెరవలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జెబి.సింధుశ్రీ, దొడ్డిగుంట జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని వి.రోహితధనలక్ష్మి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వక్తత్వంలో గోపాలపురం ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎల్.స్వప్న, వీరవరం జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్‌వి మణికంఠ, చివటం జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్.వెంకటేష్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. డిబేట్‌లో ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎం.సంజన మొదటి, నల్లజర్ల జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ.నిఖిల, కె.సాయి ద్వితీయ బహుమతులు పొందారు.

పిజిఆర్ఎస్‌లో 239 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 239 అర్జీలను స్వీకరించామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అర్జీలను పరిశీలించి సకాలంలో పరిష్కార మార్గాలు చూపాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా అర్జీలన పరిష్కరించాలన్నారు. 15 రోజులుగా స్వచ్ఛతాహి సేవలో భాగంగా జిల్లాలో పలు కార్యక్రమాలను చేపట్టామన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అక్టోబర్ 2న స్వచ్ఛత హి సేవా ముగింపు ఉత్సవాలు ఉంటాయన్నారు. 15 రోజులుగా చేపట్టిన పనులను భవిష్యత్తులో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయాలు, కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల్లో స్ఫూర్తివంతమైన పాత్రను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెసి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సచివాలయం కార్యదర్శిపై సర్పంచ్ ఫిర్యాదు

ప్రజాశక్తి- కడియం

కడియం మండలం కడియపులంక సచివాలయం–2 కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంజీ మాట్లాడుతూ కడియపులంక గ్రామ పంచాయతీ పరిధిలో గల సచివాలయం–2లో కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న మహ్మద్ బిఎ పర్వీన్ గత ఎన్నికల విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యధోరణిపై అప్పటి కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు విధుల నుంచి సస్పెండ్ చేశారు. జూన్ 13న సస్పెన్షన్ ఎత్తివేయడంతో మళ్లీ విధులకు హాజరయ్యారన్నారు. పంచాయతీ కార్యదర్శికి కాని, సర్పంచ్‌కు కాని దీనిపై ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి జమైన నిధుల సొమ్మును డ్రా చేసి పంచాయతీ ఖాతాకు జమ చేయకుండా ఏడాది కాలంగా పొంతన లేని సమాధానం చెబుతున్నారన్నారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

విజయవాడ వరద బాధితులకు చిన్నారి చేయూత

కడియం : విజయవాడలో వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు కిడ్డీ బ్యాంకులో పొదుపు చేసుకున్న నగదును ఓ చిన్నారి సోమవారం మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరావుకు విరాళంగా అందించింది. రాయవరం మండలం లొల్లకు చెందిన వార్డు సభ్యులు పోతుల శ్రీనివాస్ కుమారుడు కిశాంత్ భాను తన కిడ్డీ బ్యాంక్‌లో పొదుపు చేసుకున్న రూ.15 వేలను వరద బాధితుల కోసం అందించాడు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వివిధ ప్రభుత్వ శాఖలు, పథకాలు, సంస్థల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులను, పరిశ్రమల్లో పనిచేసే కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు బి.పవన్ మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల పట్ల వారి విధానాలు మాత్రం మారట్లేదన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమిస్తూ హక్కులను కాలరాస్తున్నాయన్నారు. వెంటనే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైం కంటింజెంట్, పార్ట్‌టైమ్, గెస్ట్, పీస్ రేట్, గౌరవ వేతనం తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనం, సౌకర్యాలు అమలు చేయాలన్నారు. వారందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. డిఎ సౌకర్యం కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, సంక్షేమ పథకాలు, ఆరోగ్య బీమా వర్తింపజేయాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా గ్రాస్ శాలరీని చెల్లించాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలోనే వేతనాలు ఇవ్వాలని, ఇప్పటి వరకూ ఉన్న బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2014 తరువాత జాయిన్ అయిన వారిని మూడు లేదా ఐదేళ్ల సర్వీసు ఎప్పుడు పూర్తయితే అప్పుడు రెగ్యులర్ చేసే విధంగా నిర్దిష్ట విధానాన్ని వెంటనే ప్రకటించాలన్నారు. 2014 జూన్ ముందు నుంచి ఎన్‌హెచ్ఎం ఇతర వైద్య, ఆరోగ్య శాఖ స్కీమ్‌ల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, 2వ ఎఎన్ఎం, ఇతర క్యాడర్‌ల పారామెడికల్ సిబ్బందిని, వివిధ వైద్య విభాగాల్లో ఉద్యోగులు అందించిన సేవలను పరిగణించి వయోపరిమితి సడలించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వి.రాంబాబు, ప్రజా సంఘాల నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, రైల్వే బాక్స్ బాయ్స్ సంఘం నాయకులు నాగేశ్వర రావు, సుదర్శన రావు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

త్వరలోనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - గోపాలపురం

దళారులు, మధ్యవర్తుల చేతులలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఇన్‌ఛార్జి తహశీల్దార్ కె.అజయ్ బాబు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై సిబ్బందికి సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రాజారావు ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారావు, అజయ్‌బాబు మాట్లాడారు. రైతు సహాయక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. దళారులు, మధ్యవర్తులు మిల్లర్ల చేతిలో రైతన్నలు నష్టపోకుండా మోసాలకు తావులేకుండా కొనుగోళ్లు నిర్వహించాలన్నారు. ఖరీఫ్ సీజన్ 2024–25కు సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2,300, గ్రేడ్–ఎ ధాన్యం క్వింటాల్‌కు రూ.2.320గా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి సెక్రటరీలు కె.శ్రీనివాసరావు, రైస్ మిల్లర్ వెలగా శ్రీరామమూర్తి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, పిపిసి సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చాగల్లు ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చాగల్లు

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో చాగల్లు మండలం ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. 4 5 తేదీల్లో విజయవాడలో జరిగే క్రికెట్ పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుంది. ఈ సందర్భంగా ఎంఇఒ గురునాథం, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయకర్, షరీఫ్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసమూర్తి, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రవివర్మ, అధ్యక్షులు రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ సత్తిరాజు, చిక్కాల హై స్కూల్ పీడీ స్వామి తదితరులు జట్టును అభినందించారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి - తాళ్లపూడి

అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో అలసత్వం వహిస్తే చూస్తూ ఊరుకోబోనని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు అధ్యక్షతన సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సంబంధిత అధికారుల నుంచి పూర్తి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులంతా పార్టీలను పక్కనపెట్టి ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించే దిశగా గ్రామస్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను నీరు, పరిశుభ్రత, డ్రెయినేజీల అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించాలన్నారు. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసిందని దాని పర్యవసానమే నేడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రమణ, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి - చాగల్లు

ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ ఎం.మెరికమ్మకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ కొన్ని చోట్ల ఇప్పటికే వరి పంట కోతకు వచ్చిందన్నారు. కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో దళారులు తక్కువ రేటుకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. ధాన్యం 75 కేజీల బస్తా రూ.1,350 ఉండగా తేమ పేరుతో దళారులు రూ.1,270 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. దీని వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. పొలాలకు వెళ్లే పుంత రోడ్లు పూడ్చాలని, మెయిన్ బజార్లో బస్టాండ్ వద్ద గోతులు పూడ్చి ప్రమాదం లేకుండా చూడాలని కోరారు. దీనికి తహశీల్దార్ స్పందించారు. దీనిపై తహశీల్దార్ స్పందించారు. పది రోజుల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం నాయకులు కొటారు నాగేశ్వరరావు, కంకటాల బుద్ధుడు, కొడవడి వెంకటరాయుడు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఇళ్ల స్థలాలు చూపించాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

గతంలో ఇళ్లు మంజూరు చేసిన లబ్ధిదారులకు వెంటనే ఇళ్ల స్థలాలను చూపించాలని, గ్రామంలో శానిటేషన్‌ను మెరుగుపర్చాలని సిఐటియు మహాసభ డిమాండ్ చేసింది. ధవళేశ్వరంలోని సిఐటియు కార్యాలయంలో దడాల శేషారావు అధ్యక్షతన జరిగిన మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్ హాజరయ్యారు. తొలుత సీతారాం ఏచూరికి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య తదితరులకు నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ ఏచూరి స్ఫూర్తితో ప్రజా సమస్యలను అధ్యయనం పోరాడాలన్నారు. ఈ మహాసభలో కర్రి రామకష్ణ తిరిగి కార్యదర్శిగా, దడాల శేషారావుని సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కె.రంగారావు, ఆర్.రామకృష్ణ, డి.నారాయణరావు, సిహెచ్.రామకృష్ణ, బి.శ్రీను, రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహం అడ్డగింత

ప్రజాశక్తి - నిడదవోలు

బాల్య వివాహాన్ని సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు అడ్డుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికను వివాహితునికి ఇచ్చి పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో బాలిక ఇంట్లోంచి పారిపోయి జువ్వల రాంబాబును ఆశ్రయించింది. వెంటనే ఆయన ఐసిడిఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు బాలికను హెచ్ఎంకు అప్పగించారు. ఐసిడిఎస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయురాలు ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

'ఆదికవి' బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా సువర్ణకుమార్

ప్రజాశక్తి-గోకవరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ బోర్డు ఆఫ్ స్టడీస్ యుజి, పీజీ చైర్మన్‌గా ప్రొఫెసర్ కె.సుబ్బారావు, మెంబెర్స్‌గా హన్నా బిఇడి కాలేజీ కరెస్పాండంట్, ప్రిన్సిపల్ డాక్టర్ బి.సువర్ణకుమార్, ఎస్‌కె ఎంబిఇడి కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వైవి.జగన్నాథ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు నియామక పత్రాలను అందజేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల పాటు ఈ పదవి ఉంటుందనానరు. ఉన్నత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్ తయారు చేయాలన్నారు. ఈసి మెంబెర్ లిటిల్ రోజ్, కరెస్పాండంట్ నారాయణరావు, బిఇడి అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ శివకుమార్‌శర్మ, బిఇడి విద్యా సంస్థల కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్స్, గోకవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివద్ధి కమిటీ మెంబర్ రాయవరపు శ్రీనివాస్, కళాశాల సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉపాధి చూపించాలని ధర్నా

ప్రజాశక్తి - చాగల్లు

తమకు ఉపాధి చూపించాలని చాగల్లులోని లిక్కర్ డిపో వద్ద సూపర్‌వైజర్లు, సేల్స్ మెన్‌లు సోమవారం ధర్నా నిర్వహించారు. కుమారదేవం సూపర్‌వైజర్ సలాది దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తూ ఉపాధి పొందామన్నారు. తమను తొలగిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ప్రయివేటు మద్యం షాపుల్లోనూ తమను కొనసాగించాలన్నారు. లేని పక్షంలో కాంట్రాక్టు ఉద్యోగాలైన ఇప్పించాలని కోరారు. అనంతరం లిక్కర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సురేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను

ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం ప్రజలను తాను ఎన్నటికీ మరువలేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. ప్రకాష్‌నగర్, కొంతమూరులో ఎన్‌టిఆర్ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్, కొంతమూరులో ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్‌లో ఎన్‌టిఆర్ సంజీవని ఉచిత ఆరోగ్య రథాన్ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు. చంద్ర బాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించి, తన కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా తలస్సేమియా చిన్నారులకు భువనేశ్వరి పౌష్టికాహారం అందించారు. తలస్సేమియా బాధితులకు ఉచితంగా రక్తం అందిస్తానని డాక్టర్ రాజేంద్రకుమార్ తెలిపారు. దీనికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్, జిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వెంకటలక్ష్మి, ఎమ్‌డి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, జిఎస్–ఎల్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఐఎంఎ అధ్యక్షులు గురుప్రసాద్ పాల్గొన్నారు

విశ్రాంత సమయంలోనూ సేవలందించాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో అందించిన విధంగానే ఉద్యోగ విరమణ తరువాత కూడా ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి ఎంపిడిఒ కార్యాలయంలో పర్యవేక్షణ అధికారిగా పనిచేస్తూ సోమవారం ఉద్యోగ విరమణ చేసిన మాతిరెడ్డి రామారావు దంపతులను ఉద్యోగులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఎ హాజరై మాట్లాడారు. ఎంపీడీవో రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అమ్మిరాజు, జూనియర్ అసిస్టెంట్ కిషోర్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజమండ్రి ఆర్‌డిఒగా కృష్ణనాయక్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ఆర్‌డిఒగా ఆర్.కృష్ణనాయక్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలని అనుసరించి, కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్ పరిధిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానన్నారు. జిల్లా, డివిజనల్, మండల స్థాయి అధికారులతో, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటానన్నారు. గతంలో ఆయన తూర్పు గోదావరి జిల్లాలో కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో రాజమహేంద్రవరం ఆర్‌డిఒగా బాధ్యతలు స్వీకరించారు.

కొవ్వూరు ఆర్‌డిఒగా రాణిసుస్మిత

ప్రజాశక్తి- కొవ్వూరు రూరల్

కొవ్వూరు ఆర్‌డిఒగా డాక్టర్ రాణిసుస్మిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె కళ్యాణదుర్గంలో పనిచేశారు. బదిలీపై కొవ్వూరుకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తావ్ స్థానంలో ఆమె వచ్చారు. సుస్మిత 2022లో గ్రూప్ –1 పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. విశాఖపట్నంలో శిక్షణ పూర్తి చేసుకొని 2023లో మొదటిసారిగా కళ్యాణదుర్గంలో ఆర్‌డిఒగా పనిచేశారు. తన స్వగ్రామం కాకినాడ జిల్లా పిఠాపురం అని తెలిపారు.

నేరాలు ఘోరాలు

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మామిదాడ గ్రామ శివారున నిర్వహిస్తున్న సారా బట్టీపై స్థానిక ఎస్ఐ రఘునాధారావు ఆధ్వర్యంలో సోమవారం సిబ్బంది దాడి చేశారు. ఈ దాడుల్లో సారా తయారీకి నిల్వ చేసిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీదారుడిని అరెస్టు చేసి, అతని నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని కత్తిపూడి గ్రామ శివారున పేకాట స్థావరంపై అన్నవరం పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో ఎస్ఐ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో నలుగురుని అరెస్టు చేసి వారి నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిషోర్‌బాబు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - అయినవిల్లి

యానం నుంచి కృష్ణా జిల్లాకు కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు పి.గన్నవరం సిఐ భీమరాజు తెలిపారు. సోమవారం అయినవిల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా అయినవిల్లి మండలం మడుపల్లి వద్ద డాక్టర్ సింబల్ లోగోతో స్విఫ్ట్ డిజైర్ కారులో తరలిస్తున్న రూ.52 వేల విలువైన 192 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన నలుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు ఈ సమావేశంలో అయినవిల్లి ఇన్‌ఛార్జి ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. అమలాపురం మండలం రెడ్డిపల్లిలో ఉత్సవాలకు లైటింగ్ ఏర్పాటు చేస్తున్న సమయంలో విద్యుత్ ఘాతానికి గురై పట్టణంలోని శ్రీరామ్‌పురానికి చెందిన కట్టా శ్రీనివాస్ (54) మతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోక్సో కేసులో యువకుని అరెస్టు

ప్రజాశక్తి - రామచంద్రాపురం

బాలికపై అత్యాచారానికి పాల్పడిన పట్టణంలోని గుబ్బలవారి వీధికి చెందిన గుత్తుల బాల వెంకట కష్ణను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించగా 15 రోజుల జ్యూడిసియల్ రిమాండుకు తరలించినట్లు సిఐ అశోక్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఏళ్ల బాలిక వెంటపడి ప్రేమిస్తున్నానని చెప్పి ఆగస్టు 16న అమ్మాయి ఇంట్లో ఒంటరిగా ఉండగా వెళ్లి కృష్ణ అత్యాచారానికి పాల్పడినట్టు సిఐ తెలిపారు.

సారా విక్రేతకు రిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

మూలస్థానంలో సోమవారం నాటు సారా విక్రయిస్తున్న పెద్దగోపి రజినిని అరెస్టు చేసి 30 లీటర్ల సారాను సీజ్ చేసినట్టు ఎస్ఐ అశోక్ తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. నాటు సారా తయారు చేసినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ నాయుడు, పోలీసులు పాల్గొన్నారు.

యువకుని అదృశ్యం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామానికి చెందిన నందికోళ్ల సునీల్‌కుమార్(29) అదృశ్యమైనట్టు అతని తల్లి నందికోళ్ల శారద పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేసింది. సోమవారం ఉదయం పనికి వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన సునీల్ కుమార్ తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న డీజిల్ స్వాధీనం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఐ.పోలవరం పోలీస్‌లు సోమవారం పట్టుకొన్నారు. ఈ ట్యాంకర్‌లో డీజిల్ విలువ సుమారు రూ.5.50 లక్షలు ఉంటుందని ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు. ట్యాంకర్ డ్రైవర్‌ను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

బాలుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - సీతానగరం

పేరాలమ్మ గుడి సమీపంలోని కాలువలో పడి గల్లంతైన ఎలుగుబంటి వినయ్(15) మృతదేహం సోమవారం లభ్యమైంది. సీతానగరం గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఫొటో షూట్ కోసం రఘుదేవపురం కోటి గ్రామాల మధ్య పేరాలమ్మ గుడి వద్దకు ఆదివారం వెళ్లారు. గుడి సమీపంలో కాలువ వద్ద సాయంత్రం ఐదు గంటలకు ఫొటో షూట్ చేస్తుండగా ఎలుగుబంటి వినయ్ కాలువలో జారి పడి గల్లంతయ్యాడు. ఎంత గాలించినా ఆచూకీ దొరకలేదు. సోమవారం సంఘటన ప్రాంతంలో కాలువలో వంద మీటర్ల దిగువన చేపల కోసం పెట్టిన వలకు చిక్కుకుని బాలుడి మృతదేహం బయటపడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వినయ్ తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చోరీ కేసులో ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి - పెరవలి

16 నెంబర్ జాతీయ రహదారిలోని తణుకు వైపు రోడ్డులో ఉన్న ఎస్ఆర్‌కె రైస్ మిల్లులో రూ.12.45లక్షల నగదు చోరీ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి నగదును రికవరీ చేశామని నిడదవోలు సిఐ వి.శ్రీనివాస్ తెలిపారు. కేసును చేధించి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ పి.అప్పారావు, రైటర్ బుద్ధేశ్వరరావు, సిబ్బందిని పోలీసులు ఉన్నతాధికారులు అభినందించారు.

యానాం వార్తలు

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్ డే

ప్రజాశక్తి - యానాం

ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద యానాం సిఐటియు కమిటీ నాయకులు, కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గుడే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను, భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. యానాం పరిధిలో ఉన్న ఇసుక ర్యాంపులను తెరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రేషన్ షాపుల ద్వారా బియ్యం ,నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలన్నారు. అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ పోస్ట్‌ను భర్తీ చేయాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేల ఉండేలా అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ వ్యవహార శైలిని మార్చుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఎఒ మునిస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కె.సత్యనారాయణ, ఇళ్ల శ్రీనివాస్, మధు, సబ్బతి రాంబాబు, తిరుకోటి శ్రీను, దాసరి రాజు, సలాది నాగబాబు, టి. మధుబాబు, పి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

ప్రజాశక్తి - యానాం

యానాంలోని ది.సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా యానాంలో 2023 - 24 విద్యా సంవత్సరానికి సంబంధించి 10, ఇంటర్‌లో 95 శాతం పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం ప్రతిభా అవార్డులు అందించారు. యానాంకు చెందిన ఇందుగుల తన్మయ (ఇంటర్), కాకి శ్రీ శ్రేయ (ఇంటర్), రెడ్డి పావని సత్య సాయిశ్రీ (టెన్త్), అనంతపల్లి నాగ అక్షయ అంజన(టెన్త్)లకు యానాం విశ్రాంత పరిపాలనాధికారి నామాడి అప్పారావు చేతుల మీదుగా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున చెక్కులను, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కాశీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతీ ఏటా విద్యార్థులకు ప్రతిభా అవార్డులను అందిస్తున్నట్టు తెలిపారు. తమ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్న విద్యార్థులకు అవార్డులను అందించడం జరుగుతుందన్నారు. తమ సొసైటీ ఆయా శాఖల ద్వారా మొత్తంగా 210 మంది విద్యార్థులకు అవార్డులు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాతపూడి ముత్యాలుకు డాక్టరేట్

ప్రజాశక్తి - యానాం

స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ తాతపూడి ముత్యాలు ఆంధ్రా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 'ప్రాథమిక విద్య యొక్క విశ్లేషణ' అనే అంశంపై ఆంధ్రా యూనివర్సిటీకి తన సిద్ధాంత గ్రంథాన్ని తాతపూడి ముత్యాలు ఆంధ్రా యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగపు సీనియర్ ప్రొఫెసర్ దొమ్మేటి పుల్లారావు పర్యవేక్షణలో సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి, ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - పిఠాపురం

సమస్యలపై అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

మున్సిపాలిటీ నెలకున్న సమస్యలపై పలువురు కౌన్సిలర్లు గళమెత్తారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వెంకటేశ్వర రావు, దేవా, లలిత, జగదీశ్వరి, శివ మాట్లాడుతూ పట్టణంలో నాన్ లే ఔట్‌లు వేస్తుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రోడ్లు, డ్రెయిన్ నిర్మాణాలు కూడా చేపడుతున్నారని, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ చర్యలు తీసుకున్నారో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోపక్క కాకినాడ రోడ్డు, కోర్టు సమీపంలో, ఇతర ప్రాంతాల్లో మున్సిపల్ స్థలాలు కబ్జాకు గురౌతుంటే ఎందుకు కబ్జాలను అడ్డుకోవడం లేదని అధికారులను నిలదీశారు. మున్సిపల్ స్థలాలు రక్షించుకునేందుకు చర్యలు చేపడుతున్నామని కమిషనర్ కౌన్సిల్‌కి తెలిపారు. కౌన్సిలర్ అన్నపూర్ణ మాట్లాడుతూ 18, 23 వార్డులో ప్రజలకు మంచినీళ్లు సక్రమంగా అందడం లేదని, పారిశుధ్యం బాగోలేదని, చెత్తను ఏరోజుకారోజు తీసుకెళ్లక పోవడంతో వీధులన్నీ దుర్గంధం వెదజల్లు తోందన్నారు. కౌన్సిలర్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ డ్రెయిన్లలో పూడికను తీయించారని, ఆ పూడికను అక్కడే వదిలివేస్తే ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఇవిఎంల గొడౌన్ భద్రతకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

గోదామును పరిశీలిసుక్తన్న కలెక్టర్ షాన్‌మోహన్

ఇ వి ఎం, వివిప్యాట్‌ల భద్రతకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివిప్యాట్ గోదామును ఆయన రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం గోదామును తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు చెప్పారు. ఈ పరిశీలనలో అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీలు ప్రతినిధులు వీరభద్రరావు, ఎస్.అప్పారావు, కె.వీరరాఘవయ్య, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు ఆర్ఒ ప్లాంట్ బహూకరణ

ప్రజాశక్తి- సామర్లకోట

ఆర్ఒ ప్లాంట్‌ను బహూకరిస్తున్న ఒఎన్‌జిసి ప్రతినిధులు

సామర్లకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కాకినాడ ఒఎన్‌జిసి యాజమాన్యం ఆర్ఒ ప్లాంట్‌ను బహూకరించింది. సోమవారం ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛతాహి సేవాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రక్షిత మంచినీరు అందించేందుకు లక్ష్యంతో ఆర్ఒ ప్లాంట్‌ను ఒఎన్‌జిసి చీఫ్ హెచ్ఆర్ షాదబ్ అన్వార్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్, పాఠశాల హెచ్ఎం కె.ప్రసూన, ఉపాధ్యాయులు జ్యోతి, రామనారాయణ, పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స కోసం జన సేవాదళ్ సాయం

ప్రజాశక్తి - కరప

బాధితురాలికి చెక్కును ఇస్తున్న సభ్యులు

గొడ్డిపాలెం గ్రామంలోని ఒక మహిళకు శస్త్రచికిత్స కోసం జన సేవాదళ్ సేవ సమితి ఆర్థిక సాయం అందించింది. సోమవారం గ్రామంలోని పెమ్మిరెడ్డి అమ్మాజీ కాలుకు ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో గ్రామంలోని యువకుల జన సేవాదళ్ సేవా సమితి సభ్యులకు తెలియపర్చింది. దీంతో సమితి సభ్యులు రూ.11 వేలను సేకరించి ఆమెకు అందజేశారు.

ప్రజలకు

మెరుగైన సేవలు అందించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలని ఆర్‌డిఒ కె.శ్రీరమణి అన్నారు. ఆర్‌డిఒను తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలు వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ పోయినది

అడపా గనిక లక్ష్మి అను నేను ఈదరపల్లి గ్రామం నుండి కాకినాడ పైడా ఇంజనీరింగ్ కాలేజీకి ఆర్టీసీ బస్సులో వెళ్ళుతుండగా మార్గ మధ్యలో నా ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో (హాల్ టికెట్ నెం. 2209136773) పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియచేయండి.

అడ్రస్:
అడపా గనిక లక్ష్మి
తండ్రి: రామచంద్రరావు
ఈదరపల్లి, అమలాపురం మండలం
సెల్: 8919596788

IN THE COURT OF THE HON'BLE VIII ADDITIONAL DISTRICT JUDGE AT RAJAMAHENDRAVARAM, E.G. DISTRICT
M.V.O.P.NO.619/2022

BETWEEN:
KOLLI RAMANA KUMARI ...*PETITIONER*
AND
THE NEW INDIA ASSURANCE CO., LTD., AND 2 OTHERS ...*RESPONDENTS*

R-2: Nemani Rama Krishna S/o Venkata Narayana, aged - 40 years, Hindu, Male, Owner of the Car bearing No. KA 51 N 5143 R/o. D.No. 3-16- 195/301, Indraprasta Yudhishtira Apartments, Venkat Nagar, Kakinada, East Godavari District - Kakinada DMC.

The 2nd respondent mentioned above may take notice that the above M.V.O.P. filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 21-10-2024 for service of notice by way of paper publication hence the 2nd respondent may take notice that he has to attend the Court **at 10:30 A.M. on 21-10-2024** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

SRI. **C.RAMA KRISHNA**
Advocate for the petitioner
Rajamahendravaram
Dt.24-09-2024.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P.No.33/2021

Between
దారా తాయారు ... పిటీషనర్
మరియు
తుమ్మలపల్లి రాజాబాబు వగైరా .... రెస్పాండెంట్స్

To
2వ రెస్పాండెంట్
వంకాయల వెంకటేశ్వరరావు
తండ్రి : వెంకట్రాజు,
మెజిస్టిక్ వీధి, కాకినాడ

పిటీషనరు దాఖలు చేసిన I.P.లో 2వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం వాయిదా **ది.17-10-2024** కాబట్టి మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల వాయిదా తేది **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలుపుకోవలెను.

వాయిదా : 17-10-2024

కాకినాడ 30-9-2024
అవసరాల నాగరాజు
అడ్వకేట్, కాకినాడ

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో..
E.P No 1/2023 OS No 497/2014

నామాల వీరభద్రం ....DHR
మరియు
నామాల సత్యవతి వగైరాలు ....JDRS

To,
R5) సూదుల అమర రత్నం w/o వెంకటేశ్వర్లు R/o కొత్త అన్నసముద్రం గ్రామం, త్రిపురాంతకం మండలం తూర్పుగోదావరి జిల్లా.

పైనెంబర్ E.P లో పై కోర్టు వారి నుండి ఇప్పటికి అనేక పర్యాయములు తగు కోర్టు వారి ద్వారా నోటీసులు జారీ చేయించగా మీరు సదరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసునిమిత్తం ది. 24-10-2024 వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజు ఉదయం 10:30 కు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని యెడల సదరు EP మీ యొక్క పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తరాల ప్రకారం
వాయిదా ది. 24-10-2024

ఇట్లు.
శ్రీ బి అనిల్ కుమార్,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

IN THE COURT OF THE HON'BLE 5th ADDITIONAL DISTRICT JUDGE AT RAJAMAHENDRAVARAM, E.G.DISTRICT
M.V.O.P.NO.400/2022

BETWEEN:
KOSU VENKAYAMMA AND 3 OTHERS ...*PETITIONERS*
AND
GANDEPALLI SRINIVASA RAO AND 2 OTHERS ...*RESPONDENTS*

R-1: Gandepalli Srinivasa Rao S/o.Kameswararao, aged- 41 years, Hindu, male, Driver of Lorry Bearing reg. No.AP 39 JH 7288, R/o. D.No. 1-83, Jaggampalem Village, Gangavaram Mandal, E.G.District 533285 Rampachodavaram DMC

R-2: Gandepalli Devi w/o. Srinivasa Rao, Aged - 38 years, Hindu, Female, Owner of Lorry bearing reg.No. AP 39 JH 7288, R/o. D.No. 1- 83, Jaggampalem Village, Gangavaram Mandal, E.G.District - 533285 - Rampachodavaram DMC

The respondents 1 and 2 mentioned above may take notice that the above M.V.O.P. filed by the petitioners claiming compensation under M.V. Act, is posted to 01-11-2024 for service of notice to the said respondents 1 and 2 by way of paper publication and hence the respondents 1 and 2 may take notice that they have to attend the Court **at 10:30 A.M. on 01-11-2024** and if they fails to attend the court on the said day, they will be set-exparte and the case will be proceeded further in their absence.

SRI. **C.RAMA KRISHNA**
Advocate for the petitioner
Rajamahendravaram
Dt.27-09-2024.

షాపుల అద్దెల సవరణపై అభ్యంతరం

ప్రజాశక్తి - పెద్దాపురం

కౌన్సిల్‌లో మాట్లాడుతున్న కౌన్సిలర్ రాజశేఖర్

మున్సిపల్ సెంటర్ సమీపంలోని తోట గోపాలకృష్ణ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల అద్దెల సవరణపై పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు సంబంధించి కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, ముప్పన శ్యామలాంబ మాట్లాడుతూ 2019 - 2023 మధ్య కాలంలో షాపుల అద్దెలు సవరణ ద్వారా తగ్గించటం వల్ల మున్సిపాలిటీ తీవ్రంగా ఆదాయం కోల్పోయిందన్నారు. గతంలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న షాపుల అద్దెలో సగం మాత్రమే మొదటి ఫ్లోర్ షాపులకు అద్దె ఉండేదన్నారు. ఈ సవరణ వల్ల క్రింది షాపులు అద్దె ఎంత ఉంటే అంత అద్దె మొదటి అంతస్తులో ఉన్న షాపుల వారు కూడా చెల్లించవలసి ఉందన్నారు. 2019 - 2022 మధ్య అప్పటి కౌన్సిల్ ఆమోదంతో అద్దెలను సవరణ చేస్తే ఇప్పుడు మళ్లీ వాటిని సవరణ చేస్తూ కౌన్సిల్ ఎజెండాలో పెట్టడం సరైంది కాదన్నారు. ఈ అంశాన్ని వాయిదా వేసి పూర్తి వివరణలతో చర్చించిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలని పట్టుబట్టారు. దీనిపై ఛైర్‌పర్సన్ తులసి మంగతాయారు మాట్లాడుతూ ఈ అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కౌన్సిలర్లు ఆకుల కృష్ణ బాపూజీ, పప్పుల దుర్గారావు మాట్లాడుతూ తమ వార్డులలో పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉందని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, డిఇఇ ఆదినారాయణ, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు, కో - ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై పూటకో మాట

ప్రజాశక్తి - పెద్దాపురం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం పూటకో మాట అన్నట్లుగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా నాయకులు కరణం ప్రసాదరావు అన్నారు. సోమవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో నెక్కల నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన శాఖా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ కోసం ఒకపక్క ప్రయత్నాలు చేస్తూనే మరోపక్క స్టీల్ ప్లాంట్‌ను సెయిల్ విలీనం చేస్తామని చెబుతూనే మరోపక్క 4 వేల మంది కాంట్రాక్టు కార్మికులను బయటకు పంపేసే పని ప్రారంభించారన్నారు. సిపిఎం పతాకాన్ని సిపిఎం సీనియర్ సభ్యులు రొంగల సుబ్బలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం సిరపరపు శ్రీనివాస్‌ను శాఖా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సభలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, యాసలపు రమేష్, డి.కృష్ణ, ఆర్ వీర్రాజు, జి.పెంటయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు

బాలభారతి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

విజయవాడ వరద బాధితులకు కోరంగి బాల భారతి విద్యా నికేతన్ విద్యార్థులు సేకరించిన రూ.50 వేల సాయాన్ని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు సంస్థ ప్రిన్సిపల్ బాల వెంకటరమణ సోమవారం అందజేశారు. ఈ సేకరణకు కరస్పాండెంట్ శ్రావణకుమారి, హెచ్ఎం బొంతు ఈశ్వర్‌ప్రసాద్, ఉపాధ్యాయులు గండి నాని, బొడ్డు చంద్రశేఖర్, వైదాని దేవి, విత్తనాల వరలక్ష్మి సహకరించారని ప్రిన్సిపల్ తెలిపారు.

2న మాంసం విక్రయాల నిషేధం

ప్రజాశక్తి - పిఠాపురం

గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం మాంసాహారాన్ని నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.కనకారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాంసం వ్యాపారస్తులు, చికెన్ స్టాల్స్, చేపల విక్రయిదారులందరూ ఆ రోజు తమ దుకాణాలను మూసివేయాలని హోటల్స్, రెస్టారెంట్లలో మాంసాహారం వంటకాలను చేయరాదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పత్రికా ప్రకటన

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, ఊలపల్లి రోడ్డు, గొల్లలమామిడాడ గ్రామ కాపురస్తుడు **వెంకే దుర్గారావు గారి కుమారుడు సుబ్రహ్మణ్యం గారు** నాకు ఇచ్చిన సంజాయిషిపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

నా క్లయింట్కు ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, ఊలపల్లి రోడ్డు, గొల్లలమామిడాడ గ్రామం కాపురస్తుడు కర్రి సుబ్బారెడ్డి గారి కుమారుడు ఆదిరెడ్డి గారు నిష్కేక్ష ఆస్తి అని అమ్మకమునకు చూపగా నా క్లయింట్ అతని వద్ద నుండి కొనుగోలు చేయుటకు ప్రయత్నం చేయుచున్నారు. సదరు ఆస్తిని ద్వారంపూడి తిరుపతయ్య జగన్‌మోహన్‌రెడ్డి గారి వద్ద నుండి గుండాబత్తుల మల్లిబాబు గారి భార్య మాధవిగారు క్రయం పొంది శ్రీ బిక్కవోలు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం దస్తావేజు నెం. (1) 1930/2013 రుగా రిజిష్టర్ పొందియున్నారు మరియు దానికి సంబంధించిన లింకు దస్తావేజులు (2) 883/2004, (3) 1985/2008, (4) 2983/2009, (5) 4072/2015, (6) 4666/2018 గుండాబత్తుల మల్లిబాబు గారి భార్య మాధవి గారు వద్ద నుండి దస్తావేజు నెం. 2719/2019గా కర్రి ఆదిరెడ్డి గారు క్రయం పొందినారు. సదరు ఆస్తి అప్పటి నుండి కర్రి ఆదిరెడ్డి గారు స్వాధీన హక్కుభుక్తములో ఉండి పన్నులు వగైరాలు చెల్లించుకుంటూ వారు షెడ్యూల్ దాఖలా ఆస్తిని విక్రయం చూపగా నా క్లయింట్ హెచ్చు క్రియ ప్రతిఫలమునకు క్రయం పొందుటకు ఒప్పందము చేసుకొనియున్నారు. కావున సదరు ఆస్తి క్రయం నిమిత్తం ఎవ్వరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ పత్రికా ప్రకటన రోజు లగాయితు ఐదు (5) రోజులలో వారికి సంబంధించిన డాక్యుమెంట్లతో మరియు తగిన ఆధారములతో దిగువ చిరునామాకు లిఖితపూర్వకముగా మాకు తెలియజేయవలసినదిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా కోరుచున్నారు. లేనియెడల నా క్లయింట్ షెడ్యూలు ఆస్తిని నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి క్రయం పొందగలరు. తదుపరి వచ్చు క్లయిములు షెడ్యూల్ ఆస్తినికానీ, నా క్లయింటుకు ఎంత మాత్రము బైండు చేయజాలవు.

<u>షెడ్యూలు దాఖలా ఆస్తి:</u>

తూర్పుగోదావరి జిల్లా, పెదపూడి మండలం, బిక్కవోలు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన గొల్లలమామిడాడ గ్రామపంచాయితీ ఏరియాలోని గొల్లలమామిడాడ గ్రామం తాలూకు రి.స. నెం. 494-11రుకు చెంది అనగా 7వ బ్లాకు, ఊలపల్లి, రోడ్డును చేరివున్న పాత డోరు నెం. 7-214 రుకు దర్శిలా డోరు నెం. 7-236 రుకు ప్రస్తుత డోరు నెం. 7-287రు, అసిస్మెంట్ నెం. 1604రు గల ఆర్.సి.సి. డాబాయిలు, యిందుకు సంబంధిత చ.గ. 180లు లేక చ.మీ. 150.48ర్లు స్థలమునకు కొలతలు, హద్దులు వివరం:

తూర్పు: అ. 25-09లు లేక మీ. 07.85 ర్లు రాజవీది. **పడమర:** అ. 25-09లు లేక మీ. 07.85 ర్లు కర్రి ఆదెమ్మగారి తాలూకు స్థలం. **ఉత్తరం:** అ. 62-10లు లేక మీ. 19.15ర్లు ద్వారంపూడి మహాలక్ష్మి గారి స్థలం. **దక్షిణం:** అ. 62-10లు లేక మీ. 19.15 ర్లు మాకిరెడ్డి అప్పన్నగారి స్థలం. సదరు హద్దుల మధ్య చ.గ. 180లు, ఆర్. సి.సి. బిల్డింగ్ ఆర్.సి.సి. ఇంటితో కూడిన యావత్తు యీజిమెంట్ హక్కులతో సహా.

ఎన్.శివశంకర్, అడ్వకేట్, పిఠాపురం, సెల్: 91771 36464

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో కాకినాడ
E.P.No.192/2023 in O.S.No.154/2022

బిట్వీన్:
కొల్లూరి వెంకట రామసుబ్రహ్మణ్య శర్మ ...DHR
మరియు
నాళం భాస్కర వీర్రాజు ...JDR

To
నాళం భాస్కర వీర్రాజు S/o. శివరామ ప్రసాద్, డోర్ నెం.2-147/3, సత్యనివాస్ కాలనీ, కొవ్వాడ సాయిబాబా గుడి దగ్గర, గంగనాపల్లి, కాకినాడ-533006.

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.17-10-2024 సం॥ తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానిమీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని ఎడల పై E.P. మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వెలిగొట్ల శ్రీనివాస్
అడ్వకేట్, కాకినాడ
సెల్. **9989749211**

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో కాకినాడ
E.P.No.191/2023 in O.S.No.65/2022

బిట్వీన్:
ఆచంట దేవిప్రసాద్ ...DHR
మరియు
నాళం రాధ ధనలక్ష్మి తాయారు ...JDR

To
నాళం రాధ ధనలక్ష్మి తాయారు W/o.నాళం బాస్కర వీర్రాజు, డోరు నెం.2-147/3, సత్యనివాస్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, గంగనాపల్లి, కొవ్వాడ, కాకినాడ రూరల్‌మండలం, కాకినాడ, 533006.

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.17-10-2024 సం॥ తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గానిమీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని ఎడల పై E.P. మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వెలిగొట్ల శ్రీనివాస్
అడ్వకేట్, కాకినాడ
సెల్. **9989749211**

మహారాజశ్రీ నరసరావుపేట అడిషినల్ సివిల్ జడ్జి (అడిషినల్ డివిజన్) గారి కోర్టులో..
IA No: 278/2024 IN OS No:120/2015

నామాల శ్రీనివాసరావు @ శ్రీనివాస్ చౌదరి ..పిటిషనర్/వాది ....DHR
మరియు
1) మెదరమెట్ల సుధారాణి వగైరాలు ....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
R11) పర్వత్తిని తేజ @ తేజస్వి, D/o సీతారామారావు (లేట్) బి॥ బై మదర్, పర్వత్తిని లక్ష్మీ w/o సీతారామారావు (లేట్) R/o మచ్చెర గ్రామం, కపిలేశ్వరపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా, మండపేట, DMC

పై నెంబర్ దావాలో IA No:278/2024, IA No: 279/2024, IA No:280/2024 మరియు IA No: 281/2024 అను పిటిషన్ లలో పై కోర్టు వారి నుండి మీకు నోటీసులు జారీ చేయించగా మీరు సదరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది.17-10-2024 వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజు ఉదయం 10:30 కు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని యెడల సదరు 4 పిటిషన్లు మీ పరోక్ష మందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తరాల ప్రకారం
వాయిదా ది. 24-10-2024

ఇట్లు.
శ్రీ బి. అనిల్ కుమార్,
పిటీషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S.152/2022

Between :
సుమల దుర్గ ... వాది
And
గేదెల సత్యవతి వగైరాలు ... ప్రతివాదులు

To
1. మితాన. సూర్యప్రకాష్ @ చిన్న S/o లేటు నారాయణ వయసు 45 సం.రాలు గుడిలంక, రాజమండ్రి 2 వ ప్రతివాది
2. మితాన మారుతి S/o చిన్నారావు వయస్సు 21 సం.లు, గుడిలంక, రాజమండ్రి 4వప్రతివాది
3. మితాన సత్యనారాయణ S/o చిన్నారావు, వయసు 19 సం.రాలు గుడిలంక రాజమండ్రి. 5వ ప్రతివాది.

NOTICE

పై నెంబర్ దావాలో మీకు నోటీసు అందే నిమిత్తం శ్రీ కోర్టు వారు తే. 04.10.2024దికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా దినము గం. 10.30ని. లకు పై కోర్టు లో మీరు కానీ, మీ తరపున వకీలు గారు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మాంచబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆర్డర్ ప్రకారము

చందాన సూర్యనారాయణ
బలగ రామకృష్ణ
గండి శ్రీనివాసరావు
బోగి వాసు
న్యాయవాదులు
సాయినగర్, బొబ్బిలి, విజయనగరం జిల్లా

IN THE COURT OF THE HON'BLE 5th ADDITIONAL DISTRICT JUDGE AT RAJAMAHENDRAVARAM, E.G. DISTRICT
M.V.O.P.NO.175/2023

BETWEEN:
KESUBOYINA RAMANA ...*PETITIONER*
AND
KARANAM VEERABABU AND 2 OTHERS ...*RESPONDENTS*

R-1: Karanam Veerababu S/o. Butchi Ramayya, Aged- 45 Years, Hindu, Male, Driver of Motor Cycle bearing Temporary reg. No.TR: TO123AP1765C, R/o. D.No. 1-20, Ramavaram Village, Jaggampeta Mandal, E.G. District- Peddapuram DMC - Cell: 9492509258

R-2: Temmanaboyina Varalakshmi W/o.Rama krishna, aged years, Hindu, Male, Owner of the Motor cycle bearing Temporary reg. No. TR:T0123AP1765C, R/o. D.No.7-222, Sai Babu Veedhi, Mallepalli Village, Gandepalli Mandal, East Godavari District 533435 Peddapuram DMC.

The respondents 1 and 2 mentioned above may take notice that the above M.V.O.P. filed by the petitioners claiming compensation under M.V. Act, is posted to 15-10-2024 for service of notice to the said respondents 1 and 2 by way of paper publication and hence the respondents 1 and 2 may take notice that they have to attend the Court **at 10:30 A.M. on 15-10-2024** and if they fails to attend the court on the said day, they will be set-exparte and the case will be proceeded further in their absence.

SRI. **C.RAMA KRISHNA**
Advocate for the petitioner
Rajamahendravaram
Dt.27-09-2024.